TELTEL/2016/68867

# శాసనసభ

TELANGANA SHASANA SABHA


తెలుగు దినపత్రిక

Published from"Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Khammam

సంపుటి : 16 సంచిక : 319 ఎడిటర్ : పి రాజేష్ హైదరాబాద్ 7-8-2024 పేజీలు : 8 వెల : రూ. 2/-

# సుప్రీంకోర్టు తీర్పును

## తప్పు పట్టిన చింతా మోహన్




న్యూఢిల్లీ, శాసనసభ న్యూస్: ఎస్సీ వర్గీకర ణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునుమాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ తప్పు పట్టారు. ఎస్సీ వర్గీ కరణపై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యంగ విరుద్ధమని, దేశ సమగ్రతకు విరుద్ధంగా సుప్రీంకోర్టు తీర్పు ఉందని మాజీ కేంద్ర మంత్రి, చింతా మోహన్ విమర్శించారు. ఈసందర్భంగా మంగళవారం

2 లో

# రుణమాఫీ అమలులో తకరారు



హైదరాబాద్, శాసన సభ న్యూస్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయట్లేదని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర పదాధికారులు, జిల్లా

మిగతా 2వ పేజీలో..

## తెలంగాణ జనం కోసం

# తపించిన గద్దర్

వర్ధంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి



హైదరాబాద్, శాసనసభ న్యూస్: ప్రజాగాయకుడు గద్దర్ వర్ధంతి సందర్భంగా గద్దర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు లర్పించారు. ఆయన చేసిన సేవలను సీఎం స్మరించుకున్నారు. పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా... పోరు తెలంగాణమా అంటూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయువుపట్టుగా నిలిచిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. పేద కుటుంబంలో పుట్టి ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన గద్దర్ ఉన్నత కొలువుల వైపు దృష్టి సారించకుండా ప్రతి ఒక్కరికి

మిగతా 2 లో






# బంగ్లాదేశ్ పరిస్థితులపై విదేశాంగ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, శాసనసభ న్యూస్: పొరుగనున్న బంగ్లాదేశ్‌లో పరిస్థితులు వేగంగా మారుతున్నాయని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జై శంకర్ వెల్లడించారు. ఆ దేశంలో పరిస్థితులు సాధ్యమైనంత త్వరగా సాధారణ స్థితికి చేరుకుంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఢాకాలోని భారత రాయబార కార్యాలయం ద్వారా ఆ దేశంలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని చెప్పారు. బంగ్లాదేశ్‌లో

మిగతా 2లో...



# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

## - మంత్రిపొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ

సిద్దిపేట, శాసనసభ న్యూస్: : ప్రభుత్వ భూముల కబ్జాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి మంత్రి పొన్నంప్రభాకర్. సూచించారు. ప్రజలు కూడా భూముల రోణలో భగస్వాములు కావాలన్నారు. ఎన్నికల వరకు రాజకీయాలు ఉండాలని తర్వాత అభివృద్ధే లక్ష్యంగా ఉండాలని సూచించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో కొత్త చెరువును మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన రాజకీయలకు అతీతంగా ప్రజా పాలన సాగుతుందన్నారు. ప్రభుత్వానికి సూచనలు ఇస్తే తాము స్వీకరిస్తామని చెప్పారు. స్వచ్ఛదనం పచ్చదనం నిత్య జీవితంలో బాగం కావాలని సూచించారు పొన్నం.

మిగతా 2లో...




## ఢిల్లీ లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో

# కీలక పరిణామం

ఢిల్లీ, శాసనసభ న్యూస్: దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రౌస్ అవెన్యూ కోర్టులో డిఫాల్ట్ బెయిల్

మిగతా 2 లో



# సంపాదకీయం

## ఒత్తిడి లేని చదువులు కావాలి

నేడు విద్యార్థి పరిసరాలతో మమేకమైన జ్ఞానానికి దూరమై మార్కుల మోజులో పడి బట్టీ చదువులను ఆశ్రయిస్తున్నాడు. ప్రస్తుత విద్యావిధానం ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులకు పోటీ ప్రపంచాన్ని అలవాటు చేయాలనే తపనతో ఎక్కువ శాతం విద్యా సంస్థలు పిల్లలను ఆట,పాటలకు కూడా తీరిక లేకుండా చేస్తూ విద్యార్థులకు ఒత్తిడి పెంచే విధంగా రూపుదిద్దుకుంది. ఈ ఒత్తిడితో కూడిన విద్య వల్ల ఆశించిన మార్కులు వస్తున్నాయనే భ్రమలో ఉన్నారే గాని ఆ మార్కులు విద్యార్థుల ఆలోచన విధానాన్ని మెరుగుపరిచేలా చేయలేవని గమనించే స్థితిలో చదువు అర్థం కానప్పుడు బట్టీసాధనం అవుతుంది. ఇంగ్లీషుమీడియం బడుల్లో భాష మీద పట్టురాకమునుపే ఆ భాషలో చదువుచెప్పటం వల్ల అర్థం కాదు. అర్థంకాని చదువుతో మార్కులుతెచ్చుకోవాలి అంటే పిల్లలకు బట్టీనేదారి. అర్థం చేసుకుని చదివితేఅరగంటలో అయ్యేపాఠానికి బట్టీపెట్టటం కోసం కొన్ని గంటలు కుస్తీపడాలి. పైగా బట్టీ పెట్టింది ఎక్కువకాలం గుర్తుండదు కనుక సేన పుమళ్ళీ దాన్ని తిరగతోడుతూ ఉండాలి. ఇందువల్ల చదువుకోసంమామూలుగా వెచ్చించాల్సినసమయం కంటే అదనపు సమయం కావాలి. వ్యక్తిత్వ వికాస విద్య అవసరం బట్టి చదువు వల్ల బుద్ధివికాసానికి, వ్యక్తిత్వ ఎదుగుదలకు ఉపయోగపడే చదువేతర కార్యక్రమాలకు కోత పడుతుంది. ఇందువల్ల పరిస్థితులకు తగ్గట్టుసర్దుకుపోయే నైపుణ్యాలు ఈ తరంపిల్లల్లో పెంపొందటం లేదు. అవి కొంతమందిలో పెంపొందినా బడితో సంబంధం లేకుండా వారితల్లిదండ్రులు తీసుకున్న అదనపు జాగ్రత్తలవల్ల అయి ఉంటుంది. మార్కులతో సంబంధం లేనిఇలాంటి నైపుణ్యాలను నేర్పే తీరికా,అవసరమూ ప్రస్తుత బడులకులేదు. మార్కులు వస్తున్నాయాలేదా అన్నదే వారికి గీటురాయి. గుది బండలా చదువు ఒత్తిడి బిడ్డలు ఎదిగాక, జీవితంలోఎదురయ్యే చిన్న చిన్న ప్రతికూలపరిస్థితుల్ని కూడా ఎదుర్కొనేచేవలేనివారుగా, సామాజికచైతన్యం లేనివారుగా తయారు అవుతున్నారు. అందుకనే పాతికేళ్ళకు మునుపుకనీ వినీ ఎరగని "చదువు ఒత్తిడి"అనే గుదిబండ ఇపుడు పిల్లలమెడలో వేలాడుతోంది. ఇంకా బ్రిటిష్ వారి విద్యావిధానాలే విద్య వంటి అనేక విషయాల్లో బ్రిటిష్ వారి విధానాలనే ఇప్పటికీ అవలంబిస్తున్నాం. గుమస్తా గిరికిఅవసరం వచ్చే చదివే నేర్చుకుంటున్నాం. వీటికి తోడు ఇప్పటి జీవనానికి దూరంగా, మామూలు జీవితానికి సంబంధం లేని పాఠాలు, బయటికి వచ్చాక తరగతి గదిలో నేర్చుకున్నది నిజజీవితంలో ఎక్కడ ఉపయోగపడ్తుందో తెలియక ఎంతో మంది విద్యార్థులుఅయోమయానికి గురి అవుతున్నారు. స్వేచ్ఛ లేని చదువు ఫ్యూచర్ లో ఏమవ్వాలి అని ఆలోచించుకొనే స్వేచ్ఛ తల్లిదండ్రులు ఇవ్వడం లేదు. విద్యాసంస్థలు ఆ చిన్నపాటి కలల్ని వీక్లీ టెస్ట్ లు, స్పెషల్ క్లాసులు అంటూ చంపేస్తున్నారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను పరిగణనలోకి తీసుకోకుండా విషయజ్ఞానాన్ని పిల్లలపై రుద్దడం జరుగుతుంది. నేటి విద్యాసంస్థలు బట్టీ చదువులతో ర్యాంకులను, మార్కులను చూపెడుతూ సమాజాన్ని మెప్పించే సంస్కృతినీ పెంచి పోషిస్తున్నారు. ఒత్తిడితో ఆత్మహత్యలు ప్రతి ఏడాది వందల సంఖ్యలో విద్యార్థులు మార్కుల టెన్షన్ తో, ఇంట్లో/కాలేజ్ ప్రెజర్ తో మానసికంగా ఒత్తిడికి లోనవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మార్పు రావాలి ఈ విద్యార్థుల బలవంతపు చావులు ఆపాలంటే మార్పు రావాల్సింది విద్యార్థుల్లో మాత్రమే కాదు. లక్షల మొత్తం ఫీజులు దొబ్బేసి.. విద్యార్థులను గంటలకు గంటలు క్లాస్ రూమ్స్ లో ఉంచేసి వారి బుర్ర టెక్స్ట్ బుక్స్ తప్ప మరో విషయం గురించి ఆలోజింపనివ్వని విద్యాసంస్థల్లో మార్పు రావాలి. ఎక్కువ మార్కులు రావాలని తమ బిడ్డలపై తీవ్ర ఒత్తిడి తెస్తున్న తల్లిదండ్రులలో మార్పు రావాలి. ధనార్జనే ధ్యేయంగా విద్యా సంస్థలను నడుపుతున్న యజమానుల్లో మార్పురావాలి. మార్కులతో విద్యార్థిని అంచనావేసే పరీక్షా విధానంలోమార్పు రావాలి. ప్రభుత్వ కరికులం లో మార్పు రావాలి. తగిన విశ్రాంతి అవసరం తగినంత నిద్ర విశ్రాంతి కూడా లేకుండా గంటల తరబడి చదివితే ఆరోగ్యం పాడయి తగిన నిద్ర లేకపోవడంవలన బుర్ర మొద్దుబారి చదివిన విషయాలు గుర్తురాక చివరికి చదివిన ప్రయోజనం కూడా దక్కకుండా పోయే ప్రమాదం ఉంది. సరళం నుండి క్లిష్టమైనవి నేర్చుకోవాలి విద్యార్థులు పెరిగేకొద్దీ వాళ్లు నేర్చుకోవలసిన ఘ్నిన, నైపుణ్య విధానాలను కూడా విద్యావేత్తలు క్రోడీకరించారు. అంటే చిన్నప్పుడు సరళమైనవిధంగా పెరిగేకొద్దీ క్లిష్టమైనవిధంగా నేర్చుకోవాలి. చదువు ముగిసే సమయానికి సంక్లిష్టమైన విషయాలను అర్థంచేసుకోవడమేకాక అంతకంటే సంక్లిష్టమైనవి రూపొందించాల్సిన బాధ్యతకూడా ఎప్పటికప్పుడు విద్యార్థుల మీద ఉంటుంది. ఉదాహరణకు వేదకాలంలోనే పిల్లలు ఒక చదువుకునే విషయాన్ని 25% ఉపాధ్యాయుడి (తల్లిదండ్రులుకూడా కావచ్చు) ద్వారా, 25% ఇతరపిల్లలతో చర్చించడం ద్వారా, 25% స్వంతంగా, చివరి 25% ఉత్తరోత్తర కాలంలో (లోతుగా ఆలోచించడం, అనుభవాలు, పరిశోధనలద్వారా) నేర్చుకుంటారని ప్రమాణీకరించారు. ఇప్పుడు మొత్తం విషయాన్ని (100%) స్కూల్లో టీచరుద్వారానే నేర్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది ఎంత అసమంజసమో వేరే చెప్పక్కర్లేదు. వివిధ పద్ధతుల్లో అభ్యసనం అవసరం ఆధునిక శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం పిల్లలు వివిధ పద్ధతుల్లో నేర్చుకుంటారు. కొంత మాటల ద్వారా, మరికొంత బొమ్మలద్వారా (చిత్రాలు, గ్రాపులు వీడియోలు), కొంత సమాచారం ద్వారా మరికొంత ఆలోచన ద్వారా, కొంత వెంటనే, మరికొంత నిదానంగా%ా% ఇలా వివిధరకాలుగా. కాబట్టి చదువునేర్పే ఇవన్నీ ఉన్నప్పుడే నేర్చుకోవడం సంపూర్ణమౌతుంది. పిల్లల మానసిక స్థితి ఆధారంగా విద్య అందివ్వాలి పిల్లల మానసిక పరిపక్వత ఆధారంగా విద్యనందించే సంస్కృతి ప్రతి పాఠశాలలో కొనసాగాలి. ఆధునిక కాలమాన పరిస్థితులకు అనుగుణంగా రూపుదిద్దుకున్న శాస్త్రీయ కరికులాన్ని నేడు పిల్లలకు అందించవలసిన అవసరం ఉంది. విద్య అనేది విషయ పరిజ్ఞానానికి పరిమితం కాకుండా ఆటలు, పాటలు లాంటి వినోద కార్యక్రమాల ద్వారా పిల్లల్లోని ప్రతిభను వెలికితీయాలి. పిల్లలకు పాఠ్యాంశాలు బోధించేటప్పుడు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ విద్యలో ఉన్న బోధనా పద్ధతులను అవలంబిస్తూ విద్య సామర్థ్యాలను సాధించాల్సిన అవసరం ఉంది. ఆంగ్ల మాధ్యమాన్ని బోధిస్తున్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు విద్యారంగ నిపుణులు సూచించిన శాస్త్రీయ కరికులంతో కూడుకున్న ప్రభుత్వ పుస్తకాలను వినియోగిస్తూ ప్రైవేట్ పాఠ్యపుస్తకాలను నిషేధించాలి. అప్పుడు విద్యార్థులపై ఒత్తిడిని తగ్గి సృజనాత్మకతతో కూడుకున్న విద్యా విధానానికి బాటలు పడతాయి.



పొలగోని రాజేష్
జర్నలిస్ట్
9866334557

## జెడ్పిహెచ్ఎస్ ఎర్రబెల్లి పాఠశాలకు మైక్ సెట్, ఆమ్లిఫైర్ వితరణ



వేలేరు, శాసనసభ న్యూస్: నర్సంపేట డి ఇ, స్వగ్రామము ఎర్రబెల్లి కి చెందిన నాగెల్లి సదానందం అతని కుమారుడు నవనీత్, కూతురు అక్షయలు జెడ్పిహేచెస్ ఎర్రబెల్లి పాఠశాలకు రూ 16500 విలువగల 40 వాట్స్ అహుజా ఆమ్లిపియర్ ను పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్బంగా పాఠశాల హెచ్ ఎం మొగిలిచెర్ల చంద్రమౌళి, అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ తాళ్లపల్లి మంజుల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మంగళవారం మైక్ సెట్, ఆమ్లిఫైర్‌ను ప్రారంబించారు. ఈసందర్బంగా ప్రధానోపా ధ్యాయులు, ఉపాద్యాయ బృందం సదానందం వారి కుటుంబ సభ్యులకు నవనీత్, అక్షయలకు ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పశు వైద్య శాల ఆవరణంలో వనమహోత్సవం

**వనపర్తి జిల్లా ప్రతినిధి,** శాసనసభ న్యూస్: వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ పశు వైద్యశాల ఆవరణంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని పశు వైద్యులు రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ రాజేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణాన్ని రక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల డాక్టర్ శ్యామ్, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది రుక్మద్దీన్, వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ జనం కోసం తపించిన గద్దర్

కూడు, గూడు, నీడ లభించాలనే లక్ష్యంతో జీవితాంత తన పాటలతో ప్రజలను చైతన్యపర్చారని పేర్కొన్నారు. తెలంగాణ జన సమితి, తెలంగాణ జన సభతో పాటు పలు ఉద్యమ సంస్థల ఏర్పాటుతో తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరులూదిన వారిలో అగ్రగణ్యుడు గద్దర్ అని గుర్తు చేశారు. పాటను తూటాగా మార్చిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని, ఆయన చేసిన సాంస్కృతిక, సాహితీ సేవకు గుర్తింపుగా నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా తమ ప్రభుత్వం మార్చిందని తెలిపారు. గద్దర్‌తో తనకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

## సుప్రీంకోర్టు తీర్పును తప్పు పట్టిన చింతా మోహన్

ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీం తీర్పు భారత అఖండతను దెబ్బతీసేలా ఉందని, దేశ పౌరుడిగా ధర్మాసనం తీర్పును వ్యతిరేకిస్తున్నానని అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు దేశం పేదరికం, కులాల గురించి తెలుసా? అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టులో ఉన్న న్యాయమూర్తులు సంపన్నులని, వారు పేద వర్గాల గురించి తీర్పు ఇస్తారా? అని చింతా మోహన్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఎప్పుడన్న దళిత వాడల్లో తిరిగారా? అని నిలదీశారు. ఎస్సీ వర్గీకరణపై న్యాయస్థానం అనాలోచిత, తల తిక్క తీర్పు ఇచ్చిందన్నారు. దేశంలో వెయ్యి ఉపకులాలు ఉన్నాయని ఎలా వర్గీకరణ చేస్తారని అన్నారు. వర్గీకరణపై కమిషన్ వేయాలని, కేంద్ర ప్రభుత్వానికిరాష్ట్రాలకు తలకాయ లేదని ఎద్దేవా చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూ ర్తుల ఎంపికలో క్రిమిలేయర్ ఉందా? అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టులో 34 మంది జడ్జీలు ఉంటే.. అందులో దక్షిణాది రాష్ట్రాల నుంచి ఉండేది ఐదుగురేనా?.. మిగిలి నవారు ఉత్తర భారత దేశం నుంచి వస్తారా? అని చింతా మోహన్ ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఐదుగు రు న్యాయమూర్తులు ఉన్నారని, ఢిల్లీ, ముంబై నుంచి 10 మంది న్యాయమూర్తులు ఉంటారా? అన్నారు. ఇది క్రిమిలేయరా? ఇక్కడ వర్గీకరణ ఉందన్నారు. దేశ సమై క్యతను దెబ్బతీసేవిధంగా ప్రధాని మోదీ నిర్ణయాలు తీసు కోవద్దని సూచించారు. రిజర్వేషన్లజోలికిమోదీ వెళ్ళారని, షేక్ హసీనాకు పట్టిన గతి పట్టకుండా కేంద్రం రిజర్వేషన్ల జోలికివెళ్ళొద్దనిచింతా మోహన్‌మరొకసారి సూచించారు.

## రుణమాఫీ అమలులో తకరారు

అధ్యక్షుల సమావేశం జరిగింది. కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 'హర్ ఘర్ తిరంగా', స్థానిక సంస్థల ఎన్నిలకపై నేతలు చర్చించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. అలాగే మాజీ కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికిపూలమాల వేసి ఘనంగా నివాళి అర్పిచారు. తెలంగాణ ఏర్పాటులో ఆమె కీలక భూమిక పోషించారని అన్నారు. ఇకపోతే భాజపా కార్యాలయంలో రుణమాఫీకి సంబంధించి కాల్‌సెంటర్ ఏర్పాటు చేశామని కిషన్ రెడ్డి అన్నారు. దీనికి వేల సంఖ్యలో ఫోన్లు వస్తున్నాయి. రుణమాఫీ కాలేదని రైతులు ఫోన్ చేసి చెబుతున్నారు. రుణమాఫీ కాకపోవడంతో వారంతా ఆందోళనలో ఉన్నారు. రుణమాఫీకి ప్రాతిపదిక ఏంటో తెలియట్లేదని రైతులు చెబుతున్నారని అన్నారు. వచ్చే నాలుగన్నరేళ్లు భాజపా నేతలు కష్టపడి పనిచేయాలి. తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి 36 శాతం ప్రజలు ఓట్లు వేశారు. ప్రజల తీర్పును సవాలుగా తీసుకొని అంకిత భావంతో పనిచేద్దాం. ఆగస్టు 15న ఎర్రకోటపై 11వ సారి మోదీ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయ నున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## బంగ్లాదేశ్ పరిస్థితులపై విదేశాంగ మంత్రి ప్రకటన

చోటు చేసుకున్న తాజా పరిణామాలపై మంగళ వారం రాజ్యసభలో కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జై శంకర్ ఓ ప్రకటన చేశారు. ఆ దేశంలో మొత్తం 19 వేల మంది భారతీయులు ఉన్నారని తెలిపారు. వారితో ప్రభుత్వం టచ్‌లోనే ఉందని వివరించారు. మైనారిటీల స్థితిగతులను పర్యవేక్షిస్తున్నాం..

అలాగే ఆ దేశంలోని మైనారిటీల స్థితిగతులను సైతం పర్యవేక్షిస్తున్నామన్నారు. బంగ్లాదేశ్‌లో విపరీతమైన దోపిడీలతో పాటు అల్లర్లు జరుగుతున్నట్లు పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య సరిహద్దు కాపలా దళాలను మరింత అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే ఆదేశించామని చెప్పారు. అదీకాక తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ఆ దేశ ఆర్మీ చీఫ్ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఎస్ జై శంకర్ గుర్తు చేశారు. మరోవైపు ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో దాదాపు 8 వేల మంది భారతీయ విద్యార్థులు స్వదేశానికి తిరిగి వచ్చిన విషయం విధితమే.

వరుస ఆందోళనలు.. చివరకు..

బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లలో సంస్కరణలు చేపట్టాలం టూ విద్యార్థులు ఇటీవల ఆందోళన బాట పట్టారు. దీంతో దేశవ్యాప్తంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఆందోళనలో వందల మంది మరణించారు. వేలాది మంది గాయపడ్డారు. అయితే ప్రధాని పదవికి రాజీనామా చేయాలని షేక్ హసినాను డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు మిన్నంటాయి. దీంతో ఆమె తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం ఆమె భారత్ చేరుకు న్నారు. పొరుగునున్న బంగ్లాదేశ్‌లో చోటు చేసుకున్న ఈ పరిణామాలపై మంగళవారం కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశా నికి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సైతం హాజరయ్యారు. ఈ సమావేశం అనంతరం మంత్రి జై శంకర్ రాజ్యసభలో పై విధంగా ప్రకటన చేశారు.

ఇంకోవైపు బంగ్లాదేశ్‌లో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ప్రభుత్వాన్ని రద్దు చేసి.. కొత్తగా మధ్యంతర ప్రభుత్వ ఏర్పాటు చేసేందుకు చర్యలు ఊపందుకున్నాయి. మరికొద్ది రోజుల్లో కొత్త ప్రభుత్వం కొలువు తీరనుంది. ఈ ప్రభుత్వానికి ప్రధాన సలహాదారునిగా నోబుల్ అవార్డ్ గ్రహీత ప్రొ.యూనస్ వ్యవహరించనున్నారు.

## ఢిల్లీ లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో కీలక పరిణామం

పిటిషన్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఉపసంహరిం చుకున్నారు. నిన్న రౌస్ అవెన్యూ కోర్టులో కవిత డిఫాల్ట్ బెయిల్ కేసు విచారణ వాయిదా పడింది. కవిత తరపు న్యాయవాదులు విచారణకు హాజరుకాకపోవడంతో జడ్జి కావేరి బవేజా అసహనం వ్యక్తం చేశారు.

వాదనలకు రాకపోతే పిటిషన్ ఉపసంహరిం చుకోవాలని జడ్జి కావేరి బవేజా పేర్కొన్నారు. రేపటికి కేసును వాయుదా వేస్తూ కోర్టు తుది విచారణ జరుపుతామని తెలిపింది. రేపు విచారణ జరగనున్న నేపథ్యంలో ఈ రోజే కేసును కవిత న్యాయవాదులు ఉపసంహరించుకున్నారు. సీబీఐ చార్జ్ షీట్‌లో తప్పులు ఉన్నాయని కవిత డిఫాల్ట్ బెయిల్‌కు అర్హురాలని జూలై 6న కవిత న్యాయవాదులు డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ వేశారు. చార్జ్ షీట్లో తప్పులేవి లేవని సీబీఐ తెలిపింది. ఇప్పటికే సీబీఐ చార్జ్ షీట్‌ను జూలై 22న కోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఆగస్టు 9న చార్జ్ షీట్‌పై రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరపనుంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇప్పట్లో తీహార్ జైలు నుంచి బయటికి వచ్చే మార్గాలు ఏ మాత్రం కనిపించట్లేదు. ఇప్పటికే బెయిల్ పిటిషన్‌ను పలుమార్లు పక్కనెట్టిన రౌస్ అవెన్యూ కోర్టు.. సోమవారం నాడు డీఫాల్ట్ బెయిల్ పిటిషన్ విచారణను వాయిదా వేసింది. ఇవాళైనా విచారణకు వస్తుందనుకుం టే.. రౌస్ అవెన్యూ కోర్టులో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఉప సంహరించుకున్నారు. కాగా.. కవితను మార్చి- 15న తొలుత ఈడీ, ఆ తర్వాత ఏప్రిల్- 11న సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

అప్పటి నుంచి కూడా కవిత బెయిల్‌కోసం ప్రయత్నిస్తున్నారు. అయితే ఈడీ, సీబీఐ పెట్టిన రెండు కేసుల్లోనూ సాధారణ బెయిల్ ఇవ్వాలన్న పిటిషన్‌ను గతంలోనే ట్రయల్ కోర్టు కొట్టివేసింది. ఈ ఆదేశాలను ఢిల్లీ హైకోర్టులో కవిత సవాల్ చేశారు. అయితే ఆమెకు అక్కడ కూడా నిరాశే ఎదురైంది. ఈ నేపథ్యంలోనే ట్రయల్ కోర్టులోనే మళ్లీ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని జూలై- 22న విచారించిన ట్రయల్ కోర్టు జడ్జి కావేరి బవేజా కేసును సోమవారానికి (ఆగస్టు-05) వాయిదా వేశారు. నిన్న విచారణకు కవిత తరుపు న్యాయవాదులు హాజరు కాలేదు. ఇవాళ డీఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను కవిత ఉపసంహరించుకున్నారు.

# యంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధికి 100 కోట్లు

## - రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి







తుర్కయంజాల్/ ఆగస్టు 06( శాసనసభ న్యూస్ ):తుర్కయంజాల్ పురపాలక పరిధిలోని అన్ని వార్డులలో గల కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉన్నామని రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి పేర్కొన్నారు.స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడలోని 18,. 19, 22, 23 వార్డుల్లో మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, స్థానిక కౌన్సిలర్లతో రాంరెడ్డి పర్యటించారు. పుర పరిధిలోని కమ్మగూడ అన్ని వార్డులలో చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చొరవతో తుర్కయంజాల్ అభివృద్ధి కోసం రూ.100కోట్లను సీఎం రేవంత్‌రెడ్డి మంజూరు చేసినట్లు రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు. కొత్తగా ఏర్పడిన అన్ని కాలనీలలో మౌలిక వసతులు కల్పించేందుకు తప్పకుండా కృషి చేస్తామన్నారు. 22వ వార్డు మరియు 19వ వార్డులలో కాలనీ ప్రజలతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, భవిష్యత్తులో అవి మనల్ని కాపాడుతాయన్నారు. అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజంలో నిర్మూలించేందుకు అందరూ కలిసి రావాలన్నారు. 22వ వార్డులోని మైనార్టీ పాఠశాల విద్యార్థులతో సమావేశమై పలు సూచనలు చేశారు. అనంతరం టీచర్స్ కాలనీలో వనమహోత్సవం కార్యక్రమం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అమరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ హరిత ధనరాజ్,టి. పి. సి. సి సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్, కౌన్సిల్ ఫ్లోర్ కోసికే ఐలయ్య, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, డి. ఈ సత్యనారాయణ, ఈ. ఈ భిక్షపతి, ఆర్. ఓ శ్రీనివాసులు, సానిటరీ ఇన్స్ పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఈ. ఈ హరీష్, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది,జవాన్లు పాల్గొన్నారు.

# జక్కంపూడిని స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాలకు వచ్చా

## -దివంగత మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు విగ్రహానికి ఘన నివాళి -రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్




రాజమహేంద్రవరం, శాసనసభ న్యూస్: దివంగత నేత, మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు నాయకత్వం తమలాంటి వారికి స్ఫూర్తిదాయకమని, ఆయన సేవ దృక్పథానికి ఆకర్షితుడై తాను రాజకీయాల్లోకి వచ్చానని రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం రాజమహేంద్రవరంలోని స్థానిక కంబాల చెరువు జంక్షన్ వద్ద స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన్ రావు విగ్రహానికి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. వైఎస్ఆర్సిపి పరిశీలకులు, నగర పార్టీ మాజీ అధ్యక్షులు నందెపు శ్రీనివాస్ అధ్యక్షతన జక్కంపూడి రామ్మోహన్ రావు 71వ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. దివంగత జక్కంపూడి రామ్మోహన్రావు తనయుడు రాజానగరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ప్రస్తుత వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు జక్కంపూడి రాజా, రుడా చైర్మన్ మాజీ శాసనసభ్యులు రౌతు సూర్యప్రకాశరావు, వైయస్సార్సీపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, జక్కంపూడి రామ్మోహన్ రావు మరో తనయుడు జక్కంపూడి గణేష్, రుడా మాజీ చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి, మాజీ శాసనసభ్యులు రౌతు సూర్యప్రకాశరావు, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, మాజీ కార్పొరేటర్లు అడపా అనిల్, మానే దొరబాబు, బొంత శ్రీహరి, ప్రసాదుల హరి, కేబుల్ శ్రీను, ఇసుకపల్లి శ్రీనివాస్, కుక్కా తాతబ్బాయి, అరవ సురేష్ కస్సే రాజేష్, కాటం రజనీకాంత్, గుత్తుల మురళీధర్, నాయకులు తగరం సోంబాబు, నరవ గోపాలకృష్ణ, డాక్టర్ లంక సత్యనారాయణ, నీలి ఆనంద్, వినయ్, వై కే ఎల్, రెడ్డి, అన్నపూర్ణ రాజు, దుంగా సురేష్, సంసాని చంటిబాబు, ఆటో డ్రైవర్లు, వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు, అభిమానులు,విద్యార్థులు పాల్గొని ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావును స్ఫూర్తిగా తీసుకొని తాను రాజకీయాలకు వచ్చానని అన్నారు. రాజకీయాలలో జక్కంపూడి ఎందరికో స్ఫూర్తి అని అన్నారు. పేదల సమస్యలను పరిష్కరించడంలో ఆయన ముందు ఉండే వారిని అన్నారు. జక్కంపూడి తనకు అత్యంత సన్నిహితులని పేర్కొన్నారు. జననేత జక్కంపూడి ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని అన్నారు.

# యువత జయశంకర్ సార్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

## - మాజీ ఎంపి నామ నాగేశ్వరరావు



**ఉమ్మడి ఖమ్మం**,శాసనసభ న్యూస్: ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎం.పి నామ నాగేశ్వరరావు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ప్రజలు కలకాలం గుర్తుంచుకునే మహోన్నత వ్యక్తి అని అన్నారు. జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధనే ఆశగా, శ్వాసగా జీవించారన్నారు. జీవితం మొత్తం ప్రజా శ్రేయస్సు, తెలంగాణ ఉద్యమానికే ధారపోసిన ఆయన ఆశయం స్ఫూర్తిదాయకమన్నారు. నామ మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ సార్ చూపిన బాటలోనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి కొరకు అడుగులు వేశారన్నారు. జీవితాంతం తెలంగాణ కోసమే తపించి, తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరుబాట చూపిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ సార్ అంటే మాజీ సియం కేసిఆర్ కు అమితమైన గౌరవం ఉందని, అందుకు నిదర్శనంగానే రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఒక జిల్లాకు, అలానే ఒక విశ్వవిద్యాలయానికి కూడా జయశంకర్ సార్ పేరు పెట్టారని నామ పేర్కొన్నారు. నేటి యువత జయశంకర్ సార్ స్ఫూర్తితో ముందుకు సాగాలని, ప్రజా హితం, ఆర్థికాభివృద్ధి, అన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



తుర్కయంజాల్ /ఆగస్టు 6(శాసన సభ న్యూస్ ): ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మంగళ వారం ఎల్బీనగర్ లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల అధ్యక్షులు కొంచెం యాదిరెడ్డి ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతన జీవిత కాలం తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం కృషి చేసిన మహనీయులు ఆచార్య జయ శంకర్ సర్ అని,హౌఆయన సేవలు మరువలేనన్నారు. జయశంకర్ మా మధ్య లేకున్నా వారు ఇచ్చిన ఉద్యమ స్ఫూర్తి మాలో ఎప్పటికీ ఉంటుందని ఉద్యమకారులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఎదురుచూస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం ఆర్గనైజర్ కారింగుల నరేందర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రతోగు గ్రామానికి సిపిఎం జిల్లా కమిటీ, చేయూత




కుక్కునూరు,శాసనసభ న్యూస్ : వేలేరుపాడు మండలంలోని గోదావరి వరద బాధితులకు సిపిఎం పార్టీ ఏలూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎర్రతోగు గ్రామానికి మంగళవారం నాడు నిత్యవసర సరుకులు పంపిణీచేయటం జరిగింది. ఈ సందర్భంగాఏలూరు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రవి మాట్లాడుతూ వేలేరుపాడు మండలంలోని ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలకు గోదావరి వరదలు గ్రామాలకు గ్రామలే నీట మునిగి , బయటకి రావటానికి నేటికీ అనేక ఇబ్బందులు పడుతున్న గ్రామాలు ఉన్నాయనీ ఏ రవి పేర్కొన్నారు.. గత3 నెలలుగా మండలం లో ప్రజలు, వ్యవసాయ కూలీలు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చేసిన ఉపాధి హామీ పథకం పని డబ్బులు పడకపోడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవలసిన దుస్థితి నెలకొన్నది ఆయన అన్నారు.ఉపాధి హామీ పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలనిప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ప్రభుత్వం సాయం ఏదైనా మండలాన్ని యూనిట్ గా తీసుకొని ఇవ్వాలని ఏ రవి కోరారు.ఏజెన్సీ ప్రాంతమంతటా ఏకాదటిగా కురస్తున్న వర్షలకు విషజ్వరాలు కూడా విపరీతంగా వస్తున్నాయని, ప్రతి గ్రామం లో హెల్త్ క్యాంపు లు నిర్వహించాలని అనంతరం కొండ రెడ్డి గ్రామం ఎర్రతోగు వాళ్ళకినిత్యవసరసరుకులు,బియ్యం,ఉల్లిపాయలు,బెండకాయలు,వంట పాత్రలు,దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం,రామకృష్ణ.జిల్లా కమిటీ సభ్యులు మడివి దుర్గారావు, మండల కార్యదర్శి ధర్ముల రమేష్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు కుంజా నవీన్ ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై వరి నాట్లతో నిరసన

## గ్రామాల్లో కుంటిపడిన శుభ్రత



**మిడ్జిల్,** శాసన సభ న్యూస్: మిడ్జిల్ గ్రామాల లోని దారులలో రోడ్ల గుంతలు ఏర్పడి నీరు నిలిచి పాదా చారులకు ఇబ్బంది పడుతున్న పట్టించుకోని అధికారులకు కనువిప్పు కలిగిన మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్గత రోడ్లపై నీరు నిల్వ ఉన్న చోట్ల వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీని పక్కదారి పట్టించడానికి స్వచ్ఛదనం పచ్చదనం అనే ఒక కొత్త నాటకాన్ని తెరపైకి తెచ్చిందన్నారు. మిడ్జిల్ గ్రామంలోని అంతర్గత రోడ్లన్నీ వర్షపు నీటితో నిలిచి గ్రామంలోని ప్రజలంతా చికెన్ గున్య బారిన పడుతున్న పట్టించుకోని అధికారులకు కనువిప్పు కలగాలనే ఉద్దేశంతో మురికిమయమైన రోడ్లపై వరి నాట్లు వేసి రోడ్ల దుస్థితిని అధికారుల దృష్టికి తీసుకురావడం జరుగిందని అన్నారు. గ్రామంలో ప్రజలు రోగాలతో ఇబ్బందులు పడుతున్న కనీసం పది రోజులకు ఒకసారైనా అధికారులు మురికిమయమైన రోడ్లపై బ్లీచింగ్ పౌడర్ చల్లలేని దుస్థితిలో ఉందన్నారు. గ్రామంలోని సిసి రోడ్లను కనీసం నెలకొకసారి కూడా ఊడిపించలేని దుస్థితి నెలకొందన్నారు. గుంతల మయమైనటువంటి రోడ్లను పూడ్చి రోడ్లపై నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని మండల బిజెపి పార్టీ డిమాండ్ చేస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు పట్నం జంగిలయ్య, బీర్ల చంద్రశేఖర్, వడ్డే బాలు, యాదయ్య,నవీన్,రాములు, రాఘవేందర్,శేఖర్, చింటూ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్** శాసనసభ న్యూస్:తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఎనలేని కృషి చేశారని అడిషనల్ డీసీపీలు నరేష్ కుమార్, ప్రసాద్ రావు అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళు లు అర్పించారు. తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని స్మరించుకున్నారు. తొలిదశ నుంచి మలి దశ ఉ ద్యమం దాకా తెలంగాణ సాధన దిశగా ప్రొఫెసర్ జయశంకర్ చేసిన పోరాటస్ఫూర్తిని కొనియాడారు. భవిష్యత్ తరాలకు గుర్తుండిపోయేలా తన సంకల్పబలంతో నిర్విరామంగా అలుపెరుగని పోరు సాగిస్తూ..స్వరాష్ట్ర సాధనకు ఆయువుపట్టుగా నిలిచిఅందరి హృదయాల్లో చెదరని ముద్ర వేశారని అన్నారు.


August
7
శ్రీ ఏనుగు ఆనంద్ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
మరియు బోనాల పండుగా
శుభాకాంక్షలు
శ్రీకాంత్ చారి
TEAM ANAND ANNA
మలెల దన్ం